प्रेस प्रकाशनी PRESS RELEASE

भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA

Azadi Ka Amrit Mahotsav

वेबसाइट : www.rbi.org.in/hindi
Website : www.rbi.org.in
ई-मेल/email : helpdoc@rbi.org.in

संचार विभाग, केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई - 400 001
**Department of Communication**, Central Office, Shahid Bhagat Singh Marg, Fort, Mumbai - 400 001 फोन/Phone: 022 - 2266 0502

తేదీ: జూన్ 06, 2022

**సెక్షన్ 56 తో కలిపి సెక్షన్ 35 A, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949 (కో-ఆపరేటివ్ సొసైటీ లకు వర్తించే మేరకు) క్రింద నిర్దేశాలు - నగర్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, అహ్మద్ నగర్, మహారాష్ట్ర - కాలపరిమితి పొడిగింపు**

భారతీయ రిజర్వు బ్యాంకు, డిసెంబర్ 06, 2021 తేదీ నాటి ఆదేశం DoS.CO.SUCBs-వెస్ట్/S2399/12.22.159/2021-22 ద్వారా నగర్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, అహ్మద్ నగర్, మహారాష్ట్ర ను డిసెంబర్ 06, 2021 వ తేదీ పనివేళల ముగింపు నుండి ఆరు మాసాల పాటు నిర్దేశాల క్రింద ఉంచింది. ఆ నిర్దేశాల చెల్లుబాటు జూన్ 06, 2022 తేదీ వరకు ఉన్నది.

2. బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 సెక్షన్ 56 తో కలిపి సెక్షన్ 35A (1) క్రింద ఇచ్చిన అధికారాలను వినియోగించుకొని ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, పైన ఉటంకించిన నిర్దేశాలు సెప్టెంబర్ 06, 2022 తేదీ వరకు, జూన్ 06, 2022 తేదీ నాటి తమ ఆదేశం DOR.MON/D-16/12.22.159/2022-23 ద్వారా సమీక్షకు లోబడి, అమలులో వుంటాయని భారతీయ రిజర్వు బ్యాంకు తెలియజేస్తున్నది.

3. పైన సూచించిన ఆదేశాల యొక్క అన్ని ఇతర నిబంధనలు మరియు షరతులు మారవు. నిర్దేశాల కాల పరిమితి పొడిగింపును సూచించే జూన్ 06, 2022 తేదీ నాటి ఆదేశం యొక్క నకలు, బ్యాంక్ ప్రాంగణంలో ప్రజా వీక్షణార్థం ప్రదర్శించబడినది.

4. పైన పేర్కొన్న నిర్దేశాల పొడిగింపు మరియు/లేదా సవరణలను బ్యాంక్ యొక్క ఆర్థిక స్థితిలో గణనీయమైన మెరుగుదల పట్ల భారతీయ రిజర్వు బ్యాంకు సంతృప్తికరంగా ఉందని భావించరాదు.

**(యోగేశ్ దయాళ్)**
చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రికా ప్రకటన: 2022-2023/320**